ఎమ్మెల్సీ ఎన్నిక అనివార్యమే..!

-స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు ముగిసిన నామినేషన్ల పర్వం
-బరిలో నిలిచిన ఎంఐఎం-బిజెపి మరో ఇద్దరు ఇండిపెండెంట్లు
-పోటీకి దూరంగా బిఆర్ఎస్
-కాంగ్రెస్ పార్టీలు
-ఎంఐఎం నుంచి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ ఎఫెండి
-బిజెపి నుంచి ఎన్.గౌతమ్‌రావు నామినేషన్
- 23న పోలింగ్ ..25న కౌంటింగ్

హైదరాబాద్, ఏప్రిల్ 4,ప్రభాతవార్త: హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. పోటీలో చివరి వరకు ఎంఐఎం మాత్రమే ఉంటుంది అని అంతా అనుకునే లోపు చివరి వరకు ఎమ్మెల్సీ ఎన్నిక అభ్యర్థి పై స్పష్టత ఇవ్వని బీజేపీ చివరి క్షణం లో ఆ పార్టీ నుండి గౌతమ్ రావు ను రంగం లోకి దింపారు. దింతో పోలింగ్ అనివార్యం అయింది. ఎంఐఎం పార్టీ నుండి అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్ ఎఫెండిని నిలబెట్టింది.అయితే ఈ పోరులో బీజేపీ కి బలం లేకపోయినా రంగం లోకి దిగడం తో అసలేం జరగబోతోంది అనే ఆలోచనలో పడ్డాయి రాజకీయా పార్టీలు. ఇప్పటి వరకు ఎమ్మెల్సీగా కొనసాగిన ఎం ఎస్ ప్రభాకర్ రావు పదవీకాలం మే 1తో ముగియనుంది. దీంతో ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చింది. మార్చి 27న నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా ..ఏప్రిల్ 4తో స్వీకరణ గడువు ముగిసింది.ఏప్రిల్ 7న నామినేషన్ పరిశీలన ఉంటుంది.అనంతరం 23న పోలింగ్ జరగనుంది. 25వ తేదీన కౌంటింగ్ చేపట్టి రిజల్ట్స్ ప్రకటిస్తారు.. మొత్తం 110 మంది ఎన్నుకునే ఎమ్మెల్సీకి అత్యధికంగా ఎంఐఎంకు 49 మంది ఓటర్లు ఉన్నారు. తర్వాత స్థానంలో బిఆర్ఎస్‌కు 25 మంది.. బిజెపికి 22 మంది.. కాంగ్రెస్‌కు 14 మంది సభ్యులు ఉన్నారు.

ఏప్రిల్ 23 న జరిగే పోలింగ్ లో 56 మంది సభ్యుల ఓట్లు దక్కించుకున్న వారే ఎమ్మెల్సీగా ఎన్నిక అవుతారు. నామినషన్ల ప్రక్రియ ముగిసే సరికి నలుగురు అభ్యర్థులు నామినేషన్ వేశారు. ఇందులో ఇద్దరు ఇండిపెండట్లు ఒకరు ఎంఐఎం పార్టీ, ఒకరు బీజేపీ పార్టీ అభ్యర్థులు ఉండటం తో పోటీ రసవత్తరంగా మారనుంది. గతంలో ఎంఐఎం మద్దతుతో బిఆర్ఎస్ ఈ స్థానాన్ని ఏకగ్రీవంగా దక్కించుకుకోగా.. ఈసారి ఎవరు గెలుచుకుంటారనేది ఆసక్తిగా మారుతోంది.

పార్టీల బలాబలాలు..

ప్రస్తుతం ఎంఐఎంకు అత్యధికంగా ఎక్స్ అఫీషియో,కార్పొరేటర్లతో కలిపి 49 మంది ఉన్నారు. వీరికి మరొక ఏడుగురు మద్దతు తెలిపితే ఎంఐఎం ప్రతిపాదించిన వ్యక్తి ఎమ్మెల్సీగా ఎన్నిక అయ్యే అవకాశం ఉంది. అయితే బిజెపికి మొత్తం 22 మంది సభ్యులు హైదరాబాద్ జిల్లా పరిధిలో ఉండగా ఇందులో ముగ్గురు ఎక్స్ అఫిషియో సభ్యులు ఉన్నారు. ఇక కాంగ్రెస్ 7గురు కార్పొరేటర్లు,మరో 7గురు ఎక్స్ అఫిషియో సభ్యులు హైదరాబాద్ జిల్లా పరిధిలో ఉన్నారు. ఇక బిఆర్ఎస్ కి 25 సభ్యులు ఉండగా అందులో 10ఎక్స్ అఫీషియ సభ్యులు ఉన్నారు. అయితే ఇప్పటికే తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంతో స్నేహ బంధం కొనసాగిస్తుండంతో కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిని నిలబెట్టలేదు. వాళ్ళు పోటీలో ఉండకుండా నేరుగా ఎంఐఎం పార్టీ కి మద్దతు తెలుపుతున్నట్లు అంతర్గతంగా వెల్లడించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మేము ఈజీ గా గెలుస్తాం అంటున్నారు ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హజన్. అయితే అటు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్ రావు కూడా హైదరాబాద్ ఎమ్మెల్సీ స్థానం కచ్చితం గా విజయం సాధిస్తాం అని ధీమా వ్యక్తం చేసారు. పార్టీలకు అతీతంగా తమకు ఓట్ వేయాలని కి కోరుతున్నామన్నారు ఎంఐఎం దురాగతాలకు వ్యతిరేకంగా బీజేపీ ను బలపరచాలని కోరుకుంటున్నారన్నారు.

ఎంఐఎంకే అవకాశం..

అయితే గెలుపుకు కావాల్సిన బలమే లేకుండా బీజేపీ ఈ పోరు లో ఏ విధంగా నెట్టుకొస్తుందో చూడాల్సి ఉంది. అటు బిఆర్ఎస్ పార్టీ మాత్రం 25 మంది ఓటర్లు ఉన్నా పోటీకి మాత్రం దిగలేదు. దీంతో పోటీలో లేని బిఆర్ఎస్ పార్టీ బీజేపీ కి మద్దతు ఇచ్చిన కూడా బీజేపీ గెలుపుకు ఇంకా 9 ఓట్లు కావాల్సి ఉంటుంది. అయినా కూడా బీజేపీ పోటీలో దిగింది అంటే కేవలం ఎంఐఎం పార్టీకి ఏకగ్రీవంగా కాకుండా ఉండేందుకేనని పలువురు పొలిటికల్ విశ్లేషకుల తెలుపుతున్నారు. ఇటీవల జరిగిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఎంఐఎం8 కాంగ్రెస్ 7 స్థానాలను పంచుకున్నాయి. దాంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఇప్పుడు కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎంఐఎం ఏకమై ఎంఐఎం అభ్యర్థిని గెలిపించుకునేలా ప్లాన్ సిద్ధం చేసింది. కాంగ్రెస్ మద్దతుతో ఎంఐఎం హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ని కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తుంది.

శ్రీరామనవమి శోభాయాత్రపై పోలీసు కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్

చిక్కడపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా హైదరాబాద్ పోలీసు అధికారులతో నగర పోలీసు కమిషనర్ సి వి ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గతంలో శోభా యాత్ర సందర్భంగా జరిగిన సంఘటనలు , బందోబస్తు ఏర్పాట్ల విషయమై చర్చించి వారికి తగిన సూచనలు జారీచేశారు. శ్రీరామనవమి ఉత్సవ సమితి, ఇతర శాఖల అధికారులతో శ్రీరామనవమి శోభా యాత్ర విషయమై జరిగిన చర్చలు, ప్రధాన ఊరేగింపు మార్గంలో ఉన్న లోటు పాట్లను అధికారులకు వివరంగా వివరించారు. చిన్న ఊరేగింపుల అనుసంధానం అయ్యే కూడలి వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించడంతో పాటు మతపరమైన ప్రదేశాలు, సమస్యాత్మకమైన ప్రాంతాలలో ప్రత్యేక అదనపు బలగాలను మోహరించాలని నిరంతరం నిఘా కొనసాగించాలని సూచించారు. ముందస్తు చర్యగా అధికారులు, సిబ్బంది, సిటీలోని అన్ని జోనల్ కంట్రోల్ రూమ్ అధికారులు, స్పెషల్ బ్రాంచ్ అధికారులు అందరు ఇప్పటి నుండే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రత్యేకంగా శోభా యాత్రలో ఎలాంటి పిక్ పాకెటింగ్, చైన్ స్నాచింగ్ లు జరగకుండా చూడాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, స్పెషల్ బ్రాంచ్ డిసిపి ఎస్.చైతన్య కుమార్, డీసీపీ(ఐటీ) పుష్పవర్ధువల్ గా జోనల్ డిసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఏసీపీలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన పోలీసు కమిషనర్ సీవీ.ఆనంద్

వరద నివారణకు సమగ్ర చర్యలు తీసుకోండి

-ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ ఇలంబర్తి ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 4,ప్రభాతవార్త: నగరంలో కురిసిన వర్షాలకు హకీంపేట వరద ప్రవాహం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా శాశ్వత పరిష్కారం చేసేందుకు పూర్తి ప్రణాళికను సిద్ధం చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, ఎస్ ఈ రత్నాకర్, ఇతర అధికారులతో కలిసి వరద ముంపుకు గురైన ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. బంజారా హిల్స్ ఎమ్మెల్యే కాలనీ, లోటస్ ఫాండ్ నుండి వర్షపు వరద ప్రవాహం హకీంపేట్ నుండి బల్కం చెరువులోకి వెళుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్‌కు వివరించారు. గతంలో వరద రాలేదని హెచ్ఎండిఏలే ఔట్ చేయడం మూలంగా వర్షం కురిసినప్పుడు వరద వస్తున్నట్లు స్థానికులు తెలిపారు. గతంలో లే ఔట్ చేయక ముందు చెట్లు ఉండటం మూలంగా ఎక్కువ వరద రాలేదని, ఇటీవల కురిసిన వర్షాలకు హకీంపేట్‌కు లే అవుట్ మట్టితో వరద వస్తుందని తెలిపారు. దీంతో వరదలో వచ్చిన మట్టిని వెంటనే తొలగించాలని ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి డి పి ఆర్ తయారు చేసి పంపాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, ఎస్.ఈ రత్నాకర్, కార్వాన్, జూబ్లిహిల్స్ ఈ. ఈలు వెంకట శేషాచలం, విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్న కమిషనర్ ఇలంబర్తి తదితరులు

ప్రశాంత వాతావరణంలో శ్రీరామనవమి : సిపి సుధీర్ బాబు

నేరెడ్ మెట్, రాచకొండ కమిషనరేట్, ఏప్రిల్, 4.ప్రభాతవార్త: శ్రీ రామ నవమి వేడుకల సందర్భంగా చేపట్టవలసిన భద్రతా ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ రాచకొండ డీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులతో నేరెడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాచకొండ కమిషనరేట్ పరిధిలో శ్రీ రామ నవమి వేడుకల సమయంలో మత సామరస్యం కాపాడేలా, ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనే శోభాయాత్ర వంటి కార్యక్రమాల బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. తమ పరిధిలో మతసామరస్యానికి కృషి చేస్తున్న వివిధ వర్గాల మతపెద్దలు మరియు శాంతి కమిటీ సభ్యుల సహకారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ విభాగపు అధికారులు మరియు సిబ్బంది శోభా యాత్ర ఊరేగింపు సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ప్రదేశాల్లో బాంబు తనిఖీ బృందాల ద్వారా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీటీవీల పనితీరును పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. ఊరేగింపుల్లో పాల్గొనే సమయంలో మహిళలు ఎటువంటి వేధింపులకు గురికాకుండా షి టీమ్స్ బృందాలు ఎల్లవేళలా విధుల్లో ఉండాలని సూచించారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా తమ పండుగలు జరుపుకోవాలని, తమ చర్యల ద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా, ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ పోటీల నిర్వహణ భద్రతా ఏర్పాట్లకు సంబంధించి కమిషనర్ గారు పలు సూచనలు చేశారు. స్టేడియం పరిసరాలలో ఉన్న సిసిటీవీల ద్వారా నిరంతర నిఘా ఉండాలని, భారీ స్థాయిలో ప్రేక్షకులు హాజరవుతున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు విదుల్లో ఉన్న అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపి మల్కాజ్‌గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి స్పెషల్ బ్రాంచ్ జీ నరసింహారెడ్డి, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ నరసింహా రెడ్డి, డీసీపీ ట్రాఫిక్1 మల్లారెడ్డి, డీసీపీ ట్రాఫిక్2 శ్రీనివాసులు, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డిసిపి శ్యామ్ సుందర్, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

వర్షాల దాటికి కూలిన 57 విద్యుత్ స్థంబాలు

దెబ్బతిన్న 44 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు
కొద్దిగంటల్లోనే పునరుద్ధరించిన సిబ్బంది
అభినందించిన సిఎండీ ముఫారఫ్ ఫారుఖీ

హైదరాబాద్, ఏప్రిల్ 4,ప్రభాతవార్త: రెండురోజుల క్రితం నగరంలోన కురిసిన వర్షానికి గ్రేటర్‌లో కూలిన 57 విద్యుత్ స్తంభాలు, 44 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. దీంతో వెంటనే సిఎం డి ముఫారఫ్ ఫారుఖీ స్పందించిన అధికారులు సిబ్బందికి సూచనలు చేయగా వాటిని వెంటనే పునరుద్దరించారు. శుక్రవారం తెల్లవారుజాము వరకు సీఎండీ, చీఫ్ ఇంజినీర్లు ఇతర అధికారులు ఫీల్డ్‌లోనే ఉన్నారు. గురువారం మధ్యాహ్నం నుండి అర్ధరాత్రి వరకు కురిసిన భారీ వర్షానికి చెట్లు వాటి కొమ్మలు విద్యుత్ తీగలపై పడటంతో స్థంభాలు, ట్రాన్స్ ఫార్మర్స్ నేలకొరిగాయి. ఈ ప్రభావంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం కలిగింది. గ్రేటర్‌లో మొత్తం 57 పోల్స్, 44 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్స్ దెబ్బతినగా వాటిలో ముఖ్యంగా హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ పరిధిలో 7 డిటిఆర్‌లు, 23 పోల్స్, హైదరాబాద్ సౌత్ సర్కిల్ పరిధిలో 11 డిటిఆర్, 15 పోల్స్, సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో 5 డిటి ఆర్, సరూర్ నగర్ సర్కిల్ 14 డిటిఆర్, 3 పోల్స్, హబ్సిగూడ 7 డిటిఆరన, 7 పోల్స్ దెబ్బతిన్నాయి. ఈసందర్భంగా సిఎండీ స్పందిస్తూ క్షేత్ర స్థాయి సిబ్బంది మరియు అధికారుల పనితీరులో చాలా మార్పు వచ్చిందని, అత్య వసర పరిస్థితి ఎదురైనపుడు ఫీల్డ్ లో అందుబాటులో వుంటూ, పునరుద్ధరణ పనులు పర్యవేక్షిస్తూ, ఎఫ్‌వోసి సబ్‌స్టేషన్ ల తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. వర్షం, ఈదురు గాలులు పునరుద్ధరణ పనులకు ఆటంకం కల్పిస్తున్నా లెక్కచేయకుండా సరఫరాను పునరుద్ధరించిన సిబ్బంది, అధికారులను సిఎండీ ముషారఫ్ ఫరూఖి భినందించారు. రాబోయే రోజుల్లో సైతం విపత్తులు తలెత్తినప్పుడు ఇదే స్ఫూర్తితో సమన్వయంతో పని చేస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

పునరుద్ధరణ పనులు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

నీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త హైదరాబాద్ మహా నగరానికి తాగునీరు సరఫరా చేసే మంజీరా వాటర్ సప్లై పథకం రెండో దశలో భాగంగా పటాన్‌చెరువు నుంచి హైదర్ నగర్ వరకు ఉన్న 1500 ఎంఎం డయా పిఎస్సీ పంపింగ్ మెయిన్‌కు ఆర్‌సి పురం, ఫాదర్ స్కూల్, ఓల్డ్ ముంబయి రోడ్డు ఈ రెండు చోట్ల భారీ లీకేజీ ఏర్పడింది. ఈ లీకేజీలు అరికట్టడానికి మరమ్మతు పనులు చేపట్టనున్నారు. ఈ పనులు ఈ రోజు రాత్రి 11 గంటల వరకు జరుగుతాయి. కాబట్టి పలు డివిజన్ల పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఓ అండ్ ఎం డివిజన్ 6 పరిధిలోని ఎర్రగడ్డ, ఎస్.ఆర్.నగర్, అమీర్ పేట్ (లోప్రెజర్ తో నీటిసరఫరా), ఓ అండ్ ఎం డివిజన్ 8 పరిధిలో హఫ్ టేక్ పాయింట్లు, బల్క్ కనెక్షన్లు, ఓ అండ్ ఎం డివిజన్ 9 పరిధిలో కెపిహెచ్‌బి కాలనీ, కూకట్ పల్లి, భాగ్య నగర్ కాలనీ, వసంత్ నగర్, ఓ అండ్ ఎం డివిజన్ 15 పరిధిలోని ఆర్‌సిపురం, అశోక్ నగర్, జ్యోతినగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, దీప్తి శ్రీ నగర్, మదీనాగూడ, మియాపూర్, ఓ అండ్ ఎం డివిజన్ 24 పరిధిలోని బీరంగూడ, అమీన్ పూర్, బొల్లారం పరిధిలో ఉన్న ప్రాంతాల వినియోగదారులు నీటిని పొదుపుగా వినియోగించుకోగలరని కోరడమైనది.

విత్తన రంగంలో విప్లవాత్మక మార్పులు

అత్తాపూర్ ఏప్రిల్ 4,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ లోని భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ (ఐసిఎఆర్-ఐఐఓఆర్) లో శుక్రవారం నీటి ఎద్దడి పరిస్థితులను సైతం తట్టుకుని అధిక దిగుబడినిచ్చే ఆముదం హైబ్రిడ్ ఐసిహెచ్ 5 యొక్క విత్తనాభివృద్ధి మరియు బయో పోలిమెర్ ఆధారిత విత్తన శుద్ధి సాంకేతికతల బదలాయింపు కార్యక్రమం నిర్వహించారు. ఐసిహెచ్ 5 హైబ్రిడ్ డా . మంజునాథ్, సీనియర్ ఆముదం బ్రీడర్ ఆధ్వర్యంలో 2021లో ఐసిఎఆర్-ఐఐఓఆర్ ద్వారా విడుదల చేశారు. ఈ సంకర రకం అధిక బెట్ట పరిస్థితుల్లో కూడా ఎకరాకు 56 క్వింటాళ్లకు తగ్గకుండా దిగుబడినిస్తుంది. వర్షాధార సాగులో పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు, ఎకరాకు 10-12 క్వింటాళ్ల వరకు కూడా దిగుబడి అందించింది. అదేవిధంగా, బయో పాలిమర్ ఆధారిత విత్తన శుద్ధి సాంకేతికత అనేది, విత్తన రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చే సామర్థం ఉన్న ఒక వినూత్న ఆవిష్కరణ. ఈ సాంకేతికత వల్ల , విత్తిన మొదటి నాళ్లలో మొక్కల అభివృద్ధి అధికంగా ఉండటమే కాకుండా, 20 శాతం అధిక దిగుబడికి కూడా దోహదం చేస్తుంది. అంతే కాక, ఈ బయో పాలిమర్ ఆధారిత విత్తన శుద్ధి సాంకేతికత ద్వారా, జీవ ఆధారిత ఎరువులు, జీవ నియంత్రిక కారకాలు, క్రిమి సంహారక మందులు వంటి ఇతర పంట కారకాలను కూడా మొక్కలకు అందచేయవచ్చు తెలిపారు. ఈ సందర్భంగా ఐసిహెచ్ 5 ఆముదం విత్తనోత్పత్తికి సంబందించిన సాంకేతికతను మరియు , బయో పాలిమర్ ఆధారిత విత్తన శుద్ధి సాంకేతికతలను కర్నూలు సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎండి పి . శ్రీనివాస రావుకి, ఐసిఎఆర్-ఐఐఓఆర్ నిర్దేశకులు డా. మాథుర్ ఆధ్వర్యం లో సాంకేతికత బదలాయింపు ఒప్పందం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ఐటిఎంయు పిఐ డా. ఆర్‌డి ప్రసాద్ , ఇతర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

కన్నులపండువగా వసంతోత్సవం



కావ్యరచయిత, నృత్యకళాకారిణులతో జస్టిస్ లక్ష్మీనారాయణ, వసుంధర, గౌరీశంకర్, ఫణీంద్ర, విజయకుమార్, సుధారాణి తదితర అతిథులు

నాంపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : ప్రముఖ సంస్థలు నవ్యసాహితీ సమితి, నవ్యనాటక సమితిల సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో వసంతోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఆచార్య ఫణీంద్ర సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి గౌరవ అతిథులు జి.వసుంధర, ఆచార్య టి.గౌరీశంకర్, సంస్థ అధ్యక్ష కార్యదర్శులు వేమరాజు విజయకుమార్, ఆర్.ఎస్.సుధారాణి తదితరులతో కలిసి డా. ఫణీంద్ర రచించిన శ్రీరామాయణ తారావళి నృత్య కావ్యంను ఆవిష్కరించి రచయితను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు. సభానంతరం నృత్యమాల డాన్స్ అకాడమీ కళారత్న మాధవీమాల బృందంచే వాసంతిక కూచిపూడి నృత్యప్రదర్శన విచ్చేసిన అశేష ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా జరిగిన శ్రీ విశ్వావసునామ ఉగాది కవిసమ్మేళనం ప్రముఖ కవుల స్వీయ కవితాగానంతో ఎంతగానో ఆకట్టుకొని పులకరింపజేశారు.

పెచ్చు లూడిపోయిన చార్మినార్‌కు మరమ్మతులు

చార్మినార్,ఏప్రిల్ 4 ప్రభాతవార్త : భారీ వర్షానికి పెచ్చు లూడి పోయిన చార్మినార్ మినార్‌కు త్వరలో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మరమ్మతుల పనులు జరగనున్నాయి. గురువారం కురిసిన భారీ వర్షానికి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం వైపు ఉన్న చార్మినార్ మినార్‌కు పెచ్చు లూడి పోయిన విషయం విధితమే. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్‌కు చెందిన ఇద్దరు ఇంజనీర్లు శుక్రవారం చారిత్రక చార్మినార్‌ను సందర్శించారు.చార్మినార్‌లోని పెచ్చు లూడి పోయిన మినార్‌ను ఇద్దరు ఇంజనీర్లు పరిశీలించారు. ఇంజనీర్లు ఇచ్చిన నివేదిక అధారంగా త్వరలో పెచ్చు లూడి పోయిన చార్మినార్ మినార్‌కు మరమ్మతులు జరగనున్నాయి.

హుస్సేన్ సాగర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

బేగంపేట ఏప్రిల్ 4,ప్రభాతవార్త హుస్సేన్ సాగర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని, సెక్రటేరియట్ పోలీసులు తెలియజేసారు.శుక్రవారం ఉదయం గం 11.30నిలకు అప్పర్ ట్యాంక్ బండ్ లోని లేపాక్షి పాయింట్ స్ట్రీట్‌లైట్ పోల్ నెం 20సమీపంలో హుస్సేన్ సాగర్‌లో మగ వ్యక్తి మృతదేహం నీటిపై తేలుతున్న విషయాన్ని గమనించిన స్థానికులు ఈ సమాచారాన్ని సెక్రటేరియట్ పోలీసులకు తెలియజేయడంతో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించామన్నారు.మృతదేహాన్ని ట్యాంక్ బండ్ శివ బృందం సహాయంతో సాగర్ నుంచి బయటకు తీసామన్నారు.అతని వయస్సు సుమారు 50నుంచి 55 సంవత్సరాలు ఉంటుందని,ఎత్తు 5.4అడుగులు ఉంటాడని,నల్లని జుట్టు ఉందని,గడ్డం కత్తిరించి ఉందని,ముదురు గోధుమ రంగు ఫార్మల్ ఫ్యాంట్, మరియూ గోధుమ రంగు డాలర్ కంపెనీ లోదుస్తులు ,ఛాతీకి కుడి వైపున ఒక పుట్టు మచ్చ మరియు కుడి చేతిలో కంకణం (ఆకుపచ్చరంగు ఆకుతో ఎరుపురంగు దారం) ఉన్నట్లు గుర్తించామన్నారు.అతని ఫ్యాంటు లో గానీ చొక్కాలో గానీ ఎలాంటి ఆధారాలు లభించ లేదని,మృతుని గుర్తించిన వారు సెక్రటేరియట్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలియజేసారు.

గేటుకు ఉరివేసుకొని కార్మికుడు ఆత్మహత్య

అత్తాపూర్ ఏప్రిల్4,ప్రభాతవార్త : కార్మికుడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజేంద్ర నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం...రాజేంద్రనగర్ లోని పీవీ నరసింహారావు వెటర్నరీ కాలేజీలో కార్మికుడిగా పని చేస్తున్న మహమ్మద్ యూసఫ్ అనుమానాస్పద స్థితిలో కాలేజీ ఆవరణలో ఉన్న ఓ గేటుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానిక బుద్వేల్ బస్తీలో మహమ్మద్ యూసఫ్ నివాసం ఉంటూ కొన్నేళ్ళుగా వెటర్నరీ కాలేజీలో లేబర్ గా పని చేస్తున్నాడు. రోజు మాదిరిగానే శుక్రవారం విధులకు వచ్చిన యూసుఫ్ సాయంత్రం కాలేజీ ఆవరణలో ఉన్న గేటుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.సమాచారం తెలుసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా 14న 'జై భీమ్' ర్యాలీ

సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

సైఫాబాద్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 14వ తేదీ సాయంత్రం 'జై భీమ్' ర్యాలీ నగరంలో నిర్వహిస్తున్నామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి తెలిపారు. ఈ ర్యాలీ బషీర్‌బాగ్‌లోని డా.బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ప్రారంభమై సచివాలయం సమీపంలోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగుతుందని శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన చెప్పారు. ఎస్సీ, ఎస్టీ,బిసి,మైనార్టి, ప్రజా విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ ర్యాలీలో అందరూ సూట్లు, బూట్లు, బ్లూ షర్టులు వేసుకుని రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా ఈ ఈ ర్యాలీ కొనసాగుతుందని, మన దేశానికి ఏకైక రక్షణ రాజ్యాంగమేనని, అలాంటి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశంలోని సబ్బంద వర్గాల ప్రజలదని సూచించారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ ఉత్సవ కమిటి ఛైర్మన్‌గా డా.మీసాల మల్లేశంను నియమించారు. అలాగే పూర్తి కమిటిని ప్రకటించారు.

6న దివ్యాంగుల కోసం ఉచితంగా శిబిరం

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంస్థాన్ ప్రతినిధుల

సైఫాబాద్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: రాష్ట్రంలోని దివ్యాంగుల కోసం ఈ నెల 6వ తేదీన చంపాపేటలోని మినర్వా గార్డెన్‌లో ఉచితంగా దివ్యాంగ్ నిర్ధారణ, శస్త్ర చికిత్స ఎంపిక, నారాయణ లింబ్ కొలతల శిబిరాన్ని నిర్వహిస్తున్నదని నారాయణ్ సేవా సంస్థన్ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థాన్ ప్రతినిధులు అల్కా చౌదరి, భగవాన్ ప్రసాద్, యశ్వంత్ పటేల్, మహేందర్‌సింగ్, రితీష్ జాగీర్దార్ ఈ శిబిరానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. దివ్యాంగు సంక్షేమం కోసం తమ సంస్థ కట్టుబడి ఉందని సంస్థ నుంచి అనుభవజ్ఞులైన డాక్టర్లు దివ్యాంగులను పరిక్షించి అధిక నాణ్యమైన, తెలికైన, మన్నికైన కృతిమ అవయవాలను రెండు నెలల తరువాత అందిస్తామని చెప్పారు. ఈ శిబిరంలో పాల్గొనే దివ్యాంగులు ఆదార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ రెండు ఫోటోలు, వైకల్యానికి సంబంధించిన సర్టిఫికేట్లు తీసుకురావాలని వారు సూచించారు. ఈ శిబిరం ప్రారంభోత్సవంలో పాల్గొనాలని కేంద్ర, మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఆహ్వానించారు.

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షా

సమావేశంలో చర్చిస్తున్న వెన్నెల, హరీష్, జగన్, మామిడి హరికృష్ణలు

రవీంద్రభారతి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక సారథి డా. జి.వి.వెన్నెల అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి, సమాచార పౌర సంబంధాలశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా పౌరసంబంధాల అధికారులతో విస్తృతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ మేరకు రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాలశాఖ స్పెషల్ కమిషర్ హరీష్, అడిషనల్ డైరెక్టర్ జగన్, తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యకార్యదర్శి, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణలతో డా. జి.వి.వెన్నెల తెలంగాణ సాంస్కృతిక కళాకారుల గురించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఏవిధంగా వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, జిల్లా పౌర సంబంధాల అధికారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి ఈ సమావేశం నిర్వహించారు.

హైమావతి బీమన్నకు కళారత్న పురస్కారం

ఎపి సిఎం చంద్రబాబునాయుడు నుంచి కళారత్న పురస్కారం అందుకుంటున్న హైమావతి బీమన్న

చిక్కడపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: బీమన్నసాహితీనిధి అధినేత్రి, ప్రముఖ గాయనీ హైమావతి బీమన్నకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉగాధి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకమైన 'కళారత్న' పురస్కారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా అందుకున్నారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభ ఏర్పాటు చేసిన సమావేశంలో హైమావతి బీమన్న వివరాలు వెల్లడించారు. కళా,సాంస్కృతిక, సాహిత్యరంగాలలో విశేషంగా ప్రతిభకనబర్చినందుకు ఈ పురస్కారాన్ని అందించి గౌరవించారు. గాయనిగా, రచయితగా, నాటకరంగ కళాకారిణిగా, సంఘసేవకురాలిగా విశేషంగా పేరును ప్రఖ్యాతలను సొంతం చేసుకున్నారు. తనకు ఎపి ప్రభుత్వం నుంచి కళారత్న పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని, ఇదే ఉత్సాహంతో ఆయా రంగాల్లో కార్యక్రమాలను నిర్వహిస్తానన్నారు.

కెపిహెచ్‌బి కాలనీలో కార్మికుడి అదృశ్యం..

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

కూలి పని చేసే యువకుడు ఇంటి నుండి బయటకు వెళ్లి కనిపించకుండా పోయిన సంఘటన కెపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కెపిహెచ్బి కాలనీ మూడో ఫేస్ కు చెందిన కూలి పని చేసే ఢిల్లేశ్వర్రావు (28) మార్చి 24వ తేదీ ఉదయం 6 గంటలకు పనిచేయడానికి బయటకు వెళ్ళాడు. తిరిగి ఇంటికి చేరుకోకపోవడంతో బంధువులు ఢిల్లేశ్వర్రావు మాచికి కోసం వెతికిన ఫలితం లేకపోయింది. దీంతో కుటుంబ సభ్యులు కెపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రేటర్‌లో నేటి నుంచి కాంక్రీట్ మిల్లర్ల బంద్

-10న ధర్నా చౌక్ వద్ద ధర్నా

హైదరాబాద్, ఏప్రిల్ 4,ప్రభాతవార్త: నిత్యవసర ధరలు ఆకాశాన్నటుతుంటే కాంక్రీట్ మిల్లర్ రేట్లు నేలను చూస్తున్నాయని, చాలామంది మిల్లర్ కార్మికులు మిల్లర్లు అమ్ముకొని ఊరి బాట పట్టే దౌర్భాగ్యమైన స్థితి నెలకొందని తెలంగాణ కాంక్రీట్ మిల్లర్ ఓనర్ అండ్ లేబర్ యూనియన్ ఛైర్మన్ వి. నాగరాజు, స్టేట్ కన్వీనర్లు రవి కుమార్ రెడ్డి, బీసం గోపాల్ లు ఆందోళన వ్యక్తం చేశారు. తగ్గుతున్న రేట్లకు నిరసనగా ఈ నెల 5వ నుంచి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంక్రీట్ మిల్లర్లను బంద్ పాటించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాద్లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... ఈ నెల 5 నుంచి కాంక్రీట్ మిల్లర్ బంద్ పాటిస్తున్నామని తెలిపారు. అదే విధంగా ఈ నెల 10వ తేదీన ధర్నాచౌక్ వద్ద పెద్ద ఎత్తున నిరసన సభ నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. బిల్డర్లు, మేస్త్రీలు, సెంట్రింగ్ మేస్త్రీలు పోటీ తత్వానికి వెళ్లి తక్కువ రేట్లలో పనులు తీసుకొని కాంక్రీట్ మిల్లర్ మరియు లేబర్ పై తీవ్ర స్థాయిలో ఆర్థిక భారాన్ని మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంక్రీట్ మిల్లర్లపై దాదాపు పది లక్షల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో లక్ష మంది దీనిపై ఆధారపడి ఉన్నారని గుర్తు చేశారు. అలాంటి వారి బతుకులను ఆర్ఎంసి పేరుతో పూర్తిగా చిన్నబిన్నం చేస్తున్నారని, దానికి తోడు రేట్ల తగ్గించడం వల్ల ఇబ్బందులు తప్పడం లేదని వాపోయారు. ప్రభుత్వం మంజూరు చేసే సిసి రోడ్డు పనుల్లో సైతం ఆర్ఎంసిలను వాడడం తో మిల్లర్ అన్నల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని అన్నారు. సీసీ రోడ్డు ప్యాచ్ వర్క్ పనిలో 5000 ఎస్ ఎఫ్ టి ఉన్న పనులకు కచ్చితంగా కాంక్రీట్ మిల్లర్నే వాడాలనే నిబంధన ప్రభుత్వం విధించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉచిత ప్రమాద భీమా రూ. 10 లక్షలు ప్రభుతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నార్త్ జోన్ ఎ సత్యనారాయణ, అధ్యక్షులు వెస్ట్ జోన్ అధ్యక్షులు రాములు, ఈస్ట్ జోన్ అధ్యక్షులు, ఈ తిరుపతయ్య, సౌత్ జోన్ అధ్యక్షులు శాంతయ్య, స్టేట్ కో కన్వీనర్లు పీ శ్రీనివాస్ యాదవ్, భగవంతు, భరత్ కుమార్, రామ్ చందర్, సభ్యులు మాధవరెడ్డి, సుల్తాన్, గోవర్ధన్, శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

బంద్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న రేపల్లె కృష్ణ, నాగరాజు, రవికుమార్‌రెడ్డి, గోపాల్ తదితరులు

బాలలకు ఉగాది పురస్కారాల ప్రధానం

చిక్కడపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: పిల్లల్లో సృజనాత్మకత వూహ శక్తినీ ప్రోత్సహించాలి అని ప్రముఖులు పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి నిర్వహణ లో సృజనాత్మక కళల్లో ప్రతిభావంతులు ఇన బాలలకు ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం సభ శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదాయపు పన్నుల శాఖ విశ్రాంత కమిషనర్ ఎం.నరసింహప్ప మాట్లాడుతూ పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న పెద్దలకు ఉగాది పురస్కారాలు ప్రభుత్వాలు లేదా సాంస్కృతిక సంస్థలు బహుకరించటం సహజమని కానీ పిల్లల్లో ప్రతిభను గుర్తించి వారిని సత్కరించటం విశేష మన్నారు వారు భవిష్యత్తులో మరింత కృషి దీక్ష తో ఉన్నత న్యాయ స్థానం కు ఎదిగేందుకు దోహద పడుతుంది అని చెప్పారు అధ్యక్షత వహించిన సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం కె.రాము మాట్లాడుతూ తాను బాల భవన్ సంచాలకుడు గా వున్న సమయం లో సంగీతం నృత్యం కళల్లో శిక్షణ ఇప్పించి జాతీయ స్థాయి లో బాల శ్రీ అవార్డ్స్ పొందేలా కృషి చేశాను అని తెలిపారు నేడు అలా జాతీయ స్థాయి పోటీలకు పిల్లలు పోవటం లేదని విచారం వ్యక్తం చేసారు గత కొన్ని ఏళ్లుగా రసమయి సంస్థ ద్వారా తామే పిల్లలో ప్రతిభను గుర్తించి వారిని సత్కరించటం చేస్తున్నామని తెలిపారు కవి వి డి రాజ గోపాల్ సభా ప్రారంభం చేసిన కార్యక్రమంలో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు అశా లత వ్యాఖ్యానం చేసిన కార్యక్రమంలో పదిహేడు మంది బాలలకు నృత్యం లోనలు గురు బాలలకు చిత్ర లేఖనంలో చెరో ఇద్దరికీ సంగీతం వాయిద్య సంగీతంలో పురస్కారాలు బహుకరించారు తొలుత పురస్కారవిజేతలచే శాస్త్రీయ సంగీతం నృత్య ప్రదర్శన జరిగాయి.

ఉగాధి పురస్కారాలను ప్రదానం చేస్తున్న ఆదాయపు పన్నుల శాఖ విశ్రాంత కమిషనర్ ఎం.నరసింహప్ప

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత : టిపిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ప్రజలకు స్వేచ్ఛను అందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించటానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,కనెక్ట్ సెంటర్ ఇంచార్జి దుర్గం భాస్కర్ అన్నారు. ఏఐసీసీ. తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి నేతృత్వంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశాన్ని శుక్రవారం శేరిలింగంపల్లి/ చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మదీనగూడ కిన్నెర గ్రాండ్ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్, ఏఐసీసీ కో ఆర్డినేటర్ పులి అనిల్‌కుమార్, చేవెళ్ల,శేరిలింగంపల్లి నియోజక వర్గ జైబాపు,జైభీమ్,జై సంవిధాన్ అభియాన్ టీపీసీసీ కో ఆర్డినేటర్,ఛైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్,చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జి భీమ్ భరత్, కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్,పూజితగౌడ్ హాజరై నియోజక వర్గ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలకు వివరించి దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశంలో ప్రస్తుతం విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని, గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజేపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోనికి తీసుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నారని అన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనుసరిస్తూ,మూడు సూత్రాలతో దేశం మొత్తం మీద జరుగుతున్న కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం కో ఆర్డినేటర్,కాంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,నియోజక వర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా అధ్యక్షులు, మహిళా నాయకులు, టెంపుల్ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ ,ఎన్ఎస్‌యూఐ నాయకులు, మైనార్టీ నాయకులు, ఎస్‌సి,ఎస్‌టీ,బీసీ,ఓసీ,నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మదీనాగూడలో జరిగిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

సమన్వయంతో శ్రీరామనవమి ఉత్సవాలు జరుపుకోవాలి : డిసిపి

సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి సురేష్ కుమార్

కొంపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

శ్రీరామనవమి ఉత్సవాలను సమన్వయంతో జరుపుకోవాలని బాలానగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. సురేష్ కుమార్ (ఐపీఎస్) అన్నారు. శుక్రవారం ఆయన బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో శ్రీరామనవమి ఉత్సాహ కమిటీ సభ్యులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన శ్రీరామ నవమి పండుగ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. ప్రధానంగా పరిమితికి మించిన మైకు శబ్దాలు ఉండకూడదని సూచించారు. పండుగ రోజున ఆలయాల వద్దకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి నిర్వాహకులు శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. భక్తులు తోపులాటలకు గురికాకుండా క్యూ పద్ధతిని పాటించేలాగా శ్రీరామనవమి ఉత్సవ కమిటీ వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావు, బాచుపల్లి సీఐ జే ఉపేందర్, బాచుపల్లి డి ఐ.యాదయ్య, బాచుపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది, బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ రామ నవమి ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సునీతరెడ్డి నియామకం

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 4 ప్రభాతవార్త

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తానని శేరిలింగంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు కొండవీటి సునీతారెడ్డి అన్నారు. తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు ఆదేశాల మేరకు రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ చేతుల మీదుగా శేరిలింగంపల్లి మండల అధ్యక్షురాలు కొండవీటి సునీతారెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు. అదే విధంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మైలారి పార్వతి,ఏబ్లాక్ ఉపాధ్యక్షురాలుగా పి.శాంతా పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులైన సునీతా రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్‌పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బిబ్లాక్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కవిత,నజియా పాల్గొన్నారు.

జగద్గిరగుట్టలో ప్రత్యేకతగా నిలిచిన చాణిక్య మెమోరియల్

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

కార్మికవాడలలో ఉన్నత చదువుల నిర్వాహణను తక్కువ మొత్తంలో నిర్వహించి చాణక్య మెమోరియల్ హైస్కూల్ ప్రత్యేకత సంతరించుకుందని తెలంగాణ రాష్ట్ర ట్రస్మా ఉపాధ్యక్షురాలు, చాణక్య మెమోరియల్ హైస్కూల్ చైర్మెన్ కరస్పాండెంట్ అల్వాల వజనా అశోక్ అన్నారు. గురువారం రాత్రి జగద్గిరిగుట్ట శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయ హాలులో అశోక్ చాణక్య మెమోరియల్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యతను వెలిసితీసేందుకు నిర్వార్థంగా శ్రమిస్తున్న జగద్గిరిగుట్ట లోని విద్యాసంస్థ తమదేనని అన్నారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక,వినోద,నృత్య,నాటకాలను ఆ మె విద్యార్థుల తల్లిదడ్రులు,ఉపాధ్యాయులతో కలసి తిలకించారు.

వికలాంగులకు తక్షణమే పింఛన్ మంజూరు చేయండి

-లోక్‌సత్తా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వర్మ

అల్వాల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: అర్హత కలిగిన ప్రతి ఒక్క వికలాంగునికి పెన్షన్ తక్షణం మంజూరు చేయాల్సిన అవసరం ఉందని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వర్మ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అల్వాల్ సర్కిల్ పరిధిలో వికలాంగులకు సంబంధించిన సుమారు 3వేలు ధరఖాస్తులు అపరిష్కృతంగా ఉన్నాయని తెలిపారు. సర్కిల్ కార్యాలయం చుట్టూ చక్కర్లు కొడుతున్నా ఫలితం ఉండడం లేదన్నారు. అధికార యంత్రాంగం నుంచి సరైన సమాధానం లేక నిరాశలో కొట్టుమిట్టాడుతున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు పథకాలు కాకుండా పెన్షన్‌లుపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. సర్కిల్ పరిధిలోనే వేలాది ధరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా జిహెచ్ఎంసి, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలు మంది ఆసగా పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. కుంటి సాకులుతో కాలయాపన చేయడం పరిపాటిగా మారిందని చెప్పారు. ప్రభుత్వాలు ఎన్నికలు సందర్భంగా వికలాంగుల పెన్షలు పెంచడంపై హామీ ఇవ్వడం వాటిని అమలులోకి తీసుకుని రావడంలో చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అదే దారిలో వెళుతోందని తెలిపారు. పెన్షన్ కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్న వికలాంగులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని శ్రీనివాస్ వర్మ స్పష్టం చేశారు.

మహనీయుల జయంతి ఉత్సవాలకు హాజరకావాలని రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్‌కు ఆహ్వానం అందజేస్తున్న జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు

బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుంది : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 126 డివిజన్ జగద్గిరిగుట్ట పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ డివిజన్, మండల స్థాయి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఒక్క బస్తి నుండి మరొక బస్తికి మహాత్మ గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్‌ల చిత్రపటాలతో పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఇటీవలే బిజెపి ప్రభుత్వం మహాత్మగాంధీ వారసత్వాన్ని, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌లను ఆహ్వానించడం చాలా బాధాకరం అన్నారు. జై బాపు.. జై భీమ్.. జై సంవిధన్ కార్యక్రమం క్షేత్రస్థాయిలో 26 జనవరి 2026 సంవత్సరం పాటు జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలలో సన్నాహక సమావేశాలు, పాదయాత్రలు నిరంతరాయంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, కృష్ణ గౌడ్, రషీద్, ఐలయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ, స్వాతి, నరేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, రవికుమార్, తిరుమలరెడ్డి, జనార్ధన్, కౌసల్య, చంద్రకళ, సాయి, ప్రవీణ్, అనిత డివిజన్, మండల, బూత్ స్థాయి స్థానిక నాయకులు, మహిళలు, కాలనీ వాసులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

నేడు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి జన్మదిన వేడుకలు

హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: త్రైత సిద్ధాంత ఆదికర్త, ఇందూజ్ఞాన ధర్మ ప్రదాత, ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారి జన్మదిన వేడుకలు ఏప్రిల్ 5వ తేదీన జరుగుతాయని ఇందూజ్ఞాన వేదిక సభ్యులు తెలిపారు. శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వేదిక సభ్యులు మాట్లాడుతూ స్వామి వారి జన్మదిన వేడుకలకు తెలంగాణ ప్రాంతం నుండి రెండువేల మందికి పైగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. సర్వ మతాలను సమానంగా ఆదరించి, కుల మతాలకు అతీతంగా యోగీశ్వరుల స్వామి రెండు వందలకు పైగా ప్రసంగాలు, త్రైత సిద్ధాంతం మీద వంద గ్రంథాలను రచించి, ఆధ్యాత్మిక చరిత్రలోనే సంచలన సృష్టించారని కొనియాడారు. సమస్త ప్రజలు ముక్తి పొంది పరమాత్మలో ఐక్యం కావాలంటే శ్రీకృష్ణుడు చెప్పిన భగవద్గీతే దారి అని, ఆ భగవద్గీతకు నిజభావాన్ని బోధిస్తున్న ప్రబోధాశ్రమం అనంతపురం జిల్లాలోని తాడిపత్రిలో ఉందని, స్వామి జన్మదిన సందర్భంగా ప్రబోధాశ్రమంలో ప్రదర్శించబడే స్వామి వారి ఆత్మజ్ఞాన సందేశాన్ని విని, యోగ మార్గంలో మరింత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కమిటీ అధ్యక్షులు గిరి, హుజూరాబాద్ కమిటీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, చెర్యాల కమిటీ అధ్యక్షులు పంచాక్షరి, జనగామ కమిటీ అధ్యక్షులు శ్రీనాథ్ శ్రేష్టి, కోడింయాల కమిటీ అధ్యక్షులు రాకేష్, లక్ష్మణ్‌పేట్ కమిటీ రాజు, వరంగల్ కమిటీ అధ్యక్షులు ఓం ప్రకాష్, ఎల్కతుర్తి అధ్యక్షులు నిరంజన్, జమ్మికుంట వెంకట్, మహబూబాబాద్ కమిటీ అధ్యక్షులు కృష్ణవేణి, జగిత్యాల కమిటీ అధ్యక్షులు వేణు, గుండేపూడి కమిటీ అధ్యక్షులు కుమార్, ఖమ్మం కమిటీ నాగరాజు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన ఎన్ఎస్ఎస్ క్యాంప్

ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త: విద్యానగర్ లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపును మేడ్చల్ మండలం న

బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ వైఖరికి నిరసనగా ఆందోళన

బోయిన్‌పల్లి మార్కెట్ వద్ద ఆందోళన చేస్తున్న వెజిటేబుల్ కమీషన్ ఏజెంట్ అసోసియేషన్ ప్రతినిధులు సోమ దేవేందర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 4 ప్రభాతవార్త: బోయిన్‌పల్లి అంబేద్కర్ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ దురుసుగా ప్రవర్థిస్తున్నాడని ఆరోపిస్తూ సికింద్రాబాద్ వెజిటేబుల్ కమీషన్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమ దేవేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం బోయిన్‌పల్లి మార్కెట్ వద్ద మెడలో నల్ల బ్యాడ్జీలు ధరించి చైర్మన్‌కు ఆనంద్ బాబు వైఖరికి నిసనగా ఆందోళన చేశారు. మార్కెట్‌లో ఓ గంట పాటు క్రయ విక్రయాలు నిలిపేస్తూ చైర్మన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కార్యాలయం ఎదుట శాంతి యుత ప్రదర్శన నిర్వహించారు. చైర్మన్ క్షమాపణ చెప్పే వరకు మార్కెట్ యార్డులో బండ్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెజిటేబుల్ కమీషన్ ఏజెంట్ అసోసియేషన్ కోశాధికారి పి.కె.క్రిష్ణ, ఉపాధ్యక్షులు మిరియాల శ్రీనివాస్,ప్రతినిధులు శ్రీకాంత్, మేకల చందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మాజీ మంత్రి సర్వేకు అభినందనలు

కేంద్ర మాజీ మంత్రి సర్వేకు అభినందనలు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు నందికంటి రవి తదితరులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 4 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతున్న కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ ఆయురారోగ్యాలతో ఉండాలని మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నందికంటి రవి, ఆర్.డి.నాగేశ్‌యాదవ్‌లు తెలిపారు. శుక్రవారం సర్వేను మర్యాదపూర్వంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు బాబురావ్, గజ్వేల్ భరత్, దుడ్డు సత్య నారాయణ, రొట్టెల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు..

వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నా విద్యార్థులు, ఉపాధ్యాయులు

నిజాంపేట్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

నిజాంపేట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు సుమతి పాఠశాల వార్షిక నివేదిక సమర్పిస్తూ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, విద్యార్థుల ప్రగతి, విద్యార్థులు సాధించిన విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ తెలుగు టీచర్ లాలయ్య వార్షికోత్సవ వేడుకలు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్థానిక దాతలు సాఫ్ట్వేర్ ఉద్యోగులు అయిన కళ్యాణి, హరిణిలు పాఠశాలకు మైక్ సెట్ బహూకరించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, వివిధ పాత్రలలో విద్యార్థులు ఒదిగి పాత్రాభినయాలు (స్కిట్స్) చేసిన తీరు అందరినీ ఆకట్టుకున్నాయి. తరగతి వారీగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యవాణి విద్యా నికేతన్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే..

గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న విద్యార్థులు

జీడిమెట్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

సత్యవాణి విద్యా నికేతన్ ఎస్ఆర్ నాయక్ నగర్ నందు శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్‌కమ్ డాన్స్‌తో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రీ ప్రైమరీ విద్యార్థులు యూకేజీ పూర్తిచేసుకుని ప్రైమరీ సెక్షన్ 1వ తరగతిలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తారు. ఈ సందర్భంగా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి వాటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో (పిబిఎల్) సబ్జెక్ట్ బేసిడ్ లేర్న్ విధానంతో విద్యార్థుల నిష్ణాతులుగా తీర్చిదిద్దుతామని అన్నారు. చిన్నారులని ఒకటో తరగతికి ప్రమోట్ అయ్యేలా నూతన విద్యా విధానంతో మదర్ టీచర్స్ ద్వారా విద్యాబోధన అందించడం సత్యవాణి విద్యానికేతన్ ప్రత్యేకత అని తెలిపారు. తమ చిన్నారుల స్పీచెస్, పాట పాడిన విధానం, చక్కటి డాన్స్‌లను చూసి తల్లిదండ్రులు ఆనందంతో పొంగిపోయారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయం

: కార్పొరేటర్ జితేందర్‌నాథ్

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

అల్వాల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: ప్రజావసరాలు మేరకు అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళుతున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని ధరణి ఎన్‌క్లేవ్‌లో 38 లక్షలు వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. అనంతరం కాలనీలో పాదయాత్ర చేయగా ఇతర అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించాలని స్థానికులు జితేందర్‌నాథ్‌ను కోరారు. దశల వారీగా సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, మల్లిఖార్జున్,వెంకటేష్ గౌడ్, దేవ, భగీరథ్, సంజీవ, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామ కళ్యాణోత్సవం వేడుకలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాక

గోషామహల్,ఏప్రిల్ 4 ప్రభాతవార్త: చారిత్రాత్మక సీతారాంబాగ్ దేవాలయంనుంచి శ్రీరామనవమి శోభయాత్ర ఈనెల 6 వ తేదిన ప్రారంభం అవుతుందని భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి ప్రతినిధులు డాక్టర్ భగవంత్‌రావు,గోవింద్‌రాఠిలు తెలిపారు. భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రతినిధులు మెట్టు వైకుంఠం,మహేందర్‌వ్యాస్, శ్రీరామ్ వ్యాస్,కరోడిమల్ కలసి వారు మాట్లాడుతూ 6వ తేదిన సీతారామ కళ్యాణోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.వేడుకలకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నట్లు తెలిపారు. ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా శ్రీరామనవమి శోభయాత్రను సీతారాంబాగ్ ఆలయం నుంచి ప్రారంభమవుతుందన్నారు.బోయిగూడ కమాన్, మంగళ్‌హాట్, జాలిహన్‌మాన్, పురానాపూల్ గాంధీవిగ్రహం చౌరస్తా, జుమ్మెరాత్‌బజార్,చుడీబజార్, బేగంబజార్‌చౌరస్తా మీదుగా కోల్సావాడి,భర్తన్‌బజార్, సిద్ధింబర్‌బజార్, శంకర్‌షేర్‌హోటల్‌ల మీదుగా గౌలిగూడచమన్, రాంమందిర్ ,పుత్లీబౌలి,కోఠి,సుల్తాన్‌బజార్ ఆంధ్రాబ్యాంకు చౌరస్తా వద్ద బహిరంగసభ జరుగుతుం

సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు డాక్టర్ భగవంత్‌రావు,ప్రధాన కార్యదర్శి గోవింద్‌రాఠిలు

దన్నారు.ఈ శోభయాత్రకు ఉత్తర్‌ప్రదేశ్ అనంతశ్రీ విభూతి స్వామి అదికేశనందన్ దేవ్ తీర్థమహారాజ్ ముఖ్యఅతిథిగా త్రిపుర డిప్యూటి స్పీకర్ రామ్‌ప్రసాద్ పాల్‌లు విచ్చేయనున్నట్లు తెపారు. ఈసమావేశంలో మాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్‌గుప్త,శ్రీరామ నవమి ఉత్సవసమితి సభ్యులు.నర్సింహ్మా కురుమ నటరాజ్‌దావేధర్,వెంకటేష్‌గౌడ్,గుణవంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.భక్తులు కూడా అధికసంఖ్యలో పాల్గొన్నవల్సింది కోరారు.కాగా ముందు జాగ్రత్త చర్యగా సమస్మాత్మకమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేకనిఘా ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. శాంతిభద్రతలను కాపాడేందుకుగాను అన్నివర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

ప్రజల సంక్షేమం పై దృష్టి పెట్టండి

-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ముషీరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: అకాల వర్షాలతో ప్రజల జీవితాలు అస్తవ్యస్తమవుతూ ఉంటే ప్రభుత్వం పట్టించుకోకపోవటం విచారకరమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. శుక్రవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ఢీటుగా మరో నగరాన్ని నిర్మిస్తామని ప్రగల్భాలు పలికే ప్రభుత్వం, విశ్వనగరాన్ని కాస్తా విషాదనగరంగా మార్చేశారని ధ్వజమెత్తారు. గురువారం కురిసిన భారీ వర్షంతో కరెంటు స్థంభాలు, చెట్లు పడిపోయి రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతున్నా ప్రభుత్వం, అధికారులు ఎటువంటి సహాయక చర్యలు చేపట్టకుండా గుడ్డివారిలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రాపర్టీ టాక్స్‌లు, ఎల్‌ఆర్‌ఎస్, బీఆర్‌ఎస్‌ల పేరుతో వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాల విషయంలో లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నగర ప్రజలను అప్రమత్తం చేసి, లోతట్టు ప్రాంతాలలో పర్యటించి, ఆపదలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేవారని గుర్తు చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి, రాబోయే వర్షాకాలం దృష్ట్యా ముందస్తు ప్రణాళికలు రూపొందించి, అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, సుక్రవేది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తలసానికి ఆహ్వానం అందజేత

ఎమ్మెల్యే తలసానికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న కార్పొరేటర్ లక్ష్మిబాల్‌రెడ్డి

అడ్డగుట్ట,ఏప్రిల్ 4 ప్రభాతవార్త: సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు ఈనెల 6వ తేదీన జరిగే వేడుకలకు హాజరు కావాలని కోరుతూ శుక్రవారం సనత్ నగర్‌లోని హన్‌మాన్ దేవాలయం పండితులు కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ముందుగా తలసానికి ప్రసాదాలు అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ అన్నా రావ్, ప్రతినిధులు సుబ్బరాజు, సురేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్‌డే వేడుకలు

గ్రాడ్యుయేషన్ సెర్మనీ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు

ముషీరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్‌లో ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ సెర్మనీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2025-26 విద్యాసంవత్సరానికి స్వాగతం పలుకుతూ శుక్రవారం జరిగిన ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్స్‌పాల్ పి. స్వర్ణలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కల్సిన ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు.

బేగంపేట ఏప్రిల్ 4.ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం లభిస్తుందని,ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు.ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఉదయం ప్రజాభవన్‌లో తెలంగాణా ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కల్సి వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను లచ్చిరెడ్డి డిప్యూటీ సీఎం కు వివరించారు.ఇందులో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌తో పాటు రాష్ట్ర స్థాయిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ అవసరాన్ని వివరించారు.ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ ,నాయకుల వినతిపై సానుకూలంగా స్పందించిన భట్టి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని,త్వరలోనే పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేస్తామని హామీ నిచ్చారు.డిప్యూటీ సీఎం ను కలిసిన వారిలో డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.రామకృష్ణ,టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు రాములు,జనరల్ సెక్రటరీ రమేష్ పాక తదితరులు ఉన్నారు.

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి - ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,ఏప్రిల్ 4 ప్రభాతవార్త: సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్లబ్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామక్రిష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం కార్కాన పోలీస్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన వాటర్ కా ్యంప్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు గార్లపాటి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ఆగిరి వెంకటేశ్, ప్రతినిధులు అశోక్, మాశెట్టి ఉపేందర్, 5వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దాల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి శోభాయాత్ర ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ఆహ్వాన పత్రిక ఆవిష్కరిస్తున్న పెండ్యాల నాగరాజు

మూసాపేట్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

శ్రీ రామనవమిని పురస్కరించుకొని ఆదివారం నిర్వహించనున్న శోభాయాత్రను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని శ్రీరామ భక్త హనుమాన్ హిందూ రాష్ట్ర సమితి అధ్యక్షులు పెండ్యాల నాగరాజు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆల్విన్ కాలనీ ఫేస్1 లోని హనుమాన్ ఆలయంలో కార్యవర్గ సభ్యులతో కలిసి శోభాయాత్రకు సంబంధించిన ఆహ్వాన పత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం 4 గంటలకు అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. వివిధ కాలనీలకు చెందిన హిందూ నేతలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రాము, వెంకట స్వామి రెడ్డి, అభిషేక్, నవీన్, సతీష్ లతో పాటు నేతలు, స్థానికులు శివకుమార్, రామకృష్ణ, ప్రకాష్, నరసింహారెడ్డి, రాయల్, అత్తరి రమేష్, సోమయ్య, కుమారచారి, వెంకటేశ్వర్ గౌడ్, వెంకటస్వామి, నాగరాజు, జయరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో చిన్నారులకు అన్నదానం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : మనకు ఉన్నదాంట్లో పేదలకు దానం చేసినప్పుడే జీవితంలో నిజమైన తృప్తి లభిస్తుందని ఎర్రగడ్డ మాజీ కార్పొరేటర్ కంజర్ల సదాశివయాదవ్ అన్నారు. శుక్రవారం మోతీనగర్ ప్రాంతంలోని కబీర్‌నగర్ గనామాస్ అనాదాశ్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ మంత్రి మాజీ సీబీఐ డైరెక్టర్ కె.విజయరామారావు జయంతిని పురస్కరించుకుని అనాదాశ్రమంలో చిన్నారులకు పండ్లు, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకగళ్‌రావునగర్ మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, కొయ్యాడ రాజ్‌కుమార్‌గౌడ్, షర్మిలా జాదవ్ పాల్గొన్నారు.

బస్తీలలో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు

బస్తీలలో పర్యటిస్తున్న కాంగ్రెస్ నాయకులు బోయ నరేష్

చార్మినార్,ఏప్రిల్ 4 ప్రభాతవార్త : భారీ వర్షానికి వరద నీరు చేరుకున్న పాతబస్తీ ఉప్పుగూడ,శివాజీనగర్,సాయి బాబానగర్, రాజీవ్‌గాంధీ నగర్‌తో పాటు పలు బస్తీలలో శుక్రవారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్ తో పాటు పలువురు కలిసి పర్యటించారు.నిన్న కురిసిన భారీ వర్షం వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.జిహెచ్‌ఎంసి అధికారులు,స్థానిక బస్తీ వాసులతో కలిసి బస్తీలలోని సమస్యలను పరిష్కరించటం జరిగిందని ఇంఛార్జి బోయ నరేష్ తెలిపారు.

అత్యంత వైభవంగా శ్రీ సుదర్శన హోమం

శ్రీ సుదర్శన్ హోమంలో పాల్గొన్న భక్తులు

చార్మినార్,ఏప్రిల్ 4 ప్రభాతవార్త : పాతబస్తీ పూల్‌బాగ్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ కమిటి చైర్మన్ బాశెట్టి లెనిన్ బాబు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీ సుదర్శన్ హోమం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు కె. మోహనాచార్యులు ఆధ్వర్యంలోస్వామి వారికి వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కుంభా ఆరాధన,అగ్ని ముఖం, నిత్య హోమం,శ్రీ మహాలక్ష్మీ హోమం,శ్రీ సుదర్శన్ హోమం తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో పూల్‌బాగ్ శ్రీ వేంకటేశ్వర మహాదేవ స్థానం చైర్మన్ బాశెట్టి లెనిన్ బాబు,పాలక వర్గ సభ్యులు పి.వేంకటేశ్వరరావు,ఆర్.మురళీధర్,ఎం.అమరేశ్వర్‌రెడ్డి,ఎం.మోహన్‌రెడ్డి,మధుమోహన్,పి.శైలజ,ప్రధాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్.శ్రీనివాస్,ప్రధాన అర్చకులు కె.మోహనా చార్యులు, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.రాజ్‌నారాయణ ముదిరాజ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

సెక్యురిటీ గార్డ్‌పై దాడి చేసిన దేవేందర్ రెడ్డిపై చర్యలు : ఆనంద్ బాబు

కంటోన్మెంట్,ఏప్రిల్ 4 ప్రభాతవార్త: వ్యక్తిగతంగా చేసుకున్న తప్పిదాలతో మార్కెట్ సెక్యురిటీ గార్డ్‌పై కమీషన్ ఏజెంట్ అధ్యక్షుడు సోమ దేవేందర్ రెడ్డి దాడి చేయడం సరైందని కాదని బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.ఆనంద్ బాబు, వైస్.చైర్మన్ డి.బి.దేవేందర్, కార్యదర్శి ఎం.వెంకన్నలు తెలిపారు. శుక్రవారం బోయిన్‌పల్లి మార్కెట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల ఽసమావేశంలో వారు మాట్లాడుతూ బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులో ఏజెన్సీ ్సకాంట్రాక్టర్‌గా పనిచేస్తున్న చరణ్ తేజ్‌పై వెజిటేబుల్ కమీషన్ ఏజెంట్, అసోసియేషన్ అధ్యక్షుడు సోమ దేవేందర్ రెడ్డి మూడు రోజుల క్రితం దాడి చేశాడు. ఈ విషయాన్ని తమ దృష ్టకి తేవడంతో దేవేందర్ రెడ్డిని కార్యాలయానికి పిలిచి ఎందుకు దాడి చేశారని ప్రశ్నించినందుకు బాధితుడు చరణ్ తేజ్‌పై తమ ముందు దాడి చేయడంతో పాటు తమపై అసభ్య కరంగా, అ మర్యాదగా, దురుసుగా మాట్లాడాడని తెలిపారు. దేవేందర్ రెడ్డి కారును పార్కింగ్‌లో పెట్టాలని సెక్యురిటీ గార్డ్ సూచించినందుకు అతనిపై

సమావేశంలో మాట్లాడుతున్న బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు

దాడి చేయడం ఽసరైంది కాదన్నారు. అదే విధంగా కమీషన్ ఏజెంట్‌లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, అక్రమ దందాలకు పాల్పడుతున్నారని, రైతుల నుంచి 10 శాతం అధికంగా కమీషన్ వసూల్ చేస్తున్నారని ఆరోపించారు. వారి తీరుపట్ల నోటీసులు జారీ చేయడంతో పాటు సెక్యురిటీ గార్డ్‌పై దాడి చేసిన దేవేందర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తిరుమలగిరి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

ప్రతిష్టాత్మకంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్

నిజాంపేట్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

3వ రోజు పాదయాత్ర చేస్తున్న పార్టీ శ్రేణులు

కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 3వ, 4వ, 5వ డివిజన్లలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 3వ రోజు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తీసుకువెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని వివరించాలన్నారు. ఆప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధీర్ రెడ్డి, ఇందిరజిత్, కోలన్ వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, రఫియా బేగమ్, కడియాల ఇందిరా, శ్రీనివాస్ రెడ్డి, చౌదరి, అరవింద్, ప్రవీణ్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, కుమార్ యాదవ్, వీరేష్, సురేష్ యాదవ్, నారాయణ రెడ్డి, రఫాత్, మహేష్, శ్రీశైలం యాదవ్, రాములు నాయక్, నాని, బల్వంత్ రెడ్డి, వర్మ, అంజనేయులు వర్మ, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు ప్రతినిధులతో ఎమ్మెల్యే శ్రీగణేష్ సమావేశం

కంటోన్మెంట్,ఏప్రిల్ 4 ప్రభాతవార్త: దేశంలో అతిపెద్ద మార్కెట్ యార్డుగా పేరొందిన బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ యార్డు, వెజిటేబుల్ కమీషన్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల మధ్య తలెత్తిన వివాదంపై కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ ఇరు వర్గాలతో వేర్వేర్‌గా సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను సేకరించారు. కమీషన్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సోమ దేవేందర్ రెడ్డితో పాటు కమిటీ సభ్యులతో సమావేశాన్నిఏర్పాటు చేసిన మార్కెట్‌లో జరిగిన గొడవ పుర్వపరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మార్కెట్ చైర్మన్ ఆర్. ఆనంద్ బాబు, వైస్.చైర్మన్ డి.బి.దేవేందర్, కార్యదర్శి వెంకన్నలతో సమావేశం ఏర్పాటు చేసి ఇరు వర్గాల మధ్య జరిగిన గొడవ పుర్వపరాలను అడిగి తెలుసుకున్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉదాత్తమైనది : ఫాదర్ అంబ్రూస్ బెక్

**శేరిలింగంపల్లి,

పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలి

-కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ

పేరుకుపోయిన మట్టిని తొలగింప చేయిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ తదితరులు

మలక్ పేట ,ఏప్రిల్ 4, ప్రభాతవార్త : పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని ముసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. భారీ గా వర్షం కురవడంతో ముసారాంబాగ్ లో వర్షానికి కొట్టుకు వచ్చిన మట్టి, వ్యర్థాలను శానిటేషన్ విభాగం సిబ్బందితో ఆమె తొలగింప చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిహెచ్ ఎంసి ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, త్వరగా పనులను పూర్తి చేయాలని కోరారు. రోడ్లు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించా రు. అదేవిధంగా శ్రీరామ నవమి పండుగ నేపథ్యంలో ఆలయాల వద్ద జరిగే ఉత్సవాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శరత్, సైట్ ఇంజనీర్ ఏడుకొండలు, సూపర్ వైజార్ సుభాష్, కాలనీవాసులు వినోద్, సురేందర్, రామ్ శ్రీవాత్సవ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా అభివృద్ధి పనులు చేపట్టాలి

న-ఎమ్మెల్యే అహ్మద్ బలాల

అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

మలక్ పేట ,ఏప్రిల్ 4, ప్రభాతవార్త : వేగవంతంగా అభివృద్ధి పనులు చేపట్టాలని మలక్ పేట్ నియోజ కవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. జిహెచ్ఎంసి, హెచ్ఆర్ డిసిఎల్, హౌసింగ్ విభాగాలకు చెందిన అధికారులతో ఎమ్మెల్యే అహ్మద్ బలాల సమీక్ష సమావేశం నిర్వహించి పలు అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సూ చించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పిర్ సింగ్, మల్లికార్జున్, కార్పొరేటర్లు సలాం షాహిద్, మినాజు ద్దీన్, నాయకులు అబ్రార్, సైఫుద్దీన్ షఫీ పాల్గొన్నారు.

జిల్లా బిజెపి నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

వనేపల్లిని సన్మానిస్తున్న బూర

మన్సూరాబాద్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ప్రజలు నమ్మే స్థితిలో లేరని బీజేపీ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని తెలంగాణ రాష్ట్రం లో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు తద్యమని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యాలయం మన్సూరా బాద్‌లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రేటర్ ఎన్నికలు త్వరలో వస్తాయని మేయర్ తో పాటు అన్ని డివిజన్ లో బిజెపి గెలవడం లో అందరూ కలిసి రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు దిగజారుతుందని రాష్ట్రంలో బిజెపి ప్రబుత్వం రావడం ఖాయమని స్పష్టం చేశారు. జిల్లా ఆధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజులలో బిజెపి కార్యాచరణతో పాటు రానున్న ఎలక్షన్లలో బిజెపి పార్టీ అధికారం లోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తా మని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరాల శేఖర్ జీ, సుభాష్‌చందర్‌జీ, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జీ రవికుమార్ యాదవ్, బిజెపి రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జంగారెడ్డి, జోర్రిగల శ్రీకాంత్ ,కొత్త రవీందర్‌గౌడ్ ,కళ్ళెం బాల్‌రెడ్డి ,చెన్నకేశవరెడ్డి, కార్పొ రేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, లచ్చిరెడ్డి ,కళ్ళెం నవజీవన్‌రెడ్డి, బండారి భాస్కర్ ,మహిళా మోర్చా నాయకులు గీతా రెడ్డి ,శ్యా మల,గంగాధర్ రెడ్డి , శివ సింగ్, అనిల్ గౌడ్,రాధాకృష్ణ యాద వ్, హనుమంతనాయక్, నరేంద్రముదిరాజ్, సంజీవ్ , అశోక్ , మహిళా మోర్చా , బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

ముంపునకు గురైన కాలనీలు సహాయక చర్యలు

సహాయక చర్యల్లో పాల్గొన్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: భారీ వర్షం కురియడంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే సహాయక చర్యలు చేపట్టామని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలవల్ల గడ్డిఅన్నారం డివిజన్ న్యాగడ్డిఅన్నారం, పిఖీటి కాలనీ, కమలానగర్‌కాలనీలో ప్రధానరోడ్ మార్గం వర్షపునీటితో నిండి జలమయం అవడంతో కార్పొరేటర్ భారీ వర్షంలో కాలనీకీ వెళ్లి వరద నిట్టి కాలువకు అడ్డుగా ఉన్న చెత్తాచెదారాన్ని బీజేపీ కార్యకర్తల సహాయంతో తొలగింప చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రాకూడదని, వాతావరణం శాఖ సమాచారం మేరకు రాష్ట్రంలో అతి భారీవర్షాలు పడే సూచన ఉందని, ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ స్తంభాలు, శిధిలా వస్థలో ఉన్న ఇళ్ళకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు, బీజేపీ కార్యకర్తలు, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణానికి ముస్తాబైన రామాలయం

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: సీతారామ కళ్యాణానికి చైతన్యపురి లోని రామాలయం ముస్తాబయింది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయం ఆవరణలో శ్రీసీతా రాముల కళ్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించడా నికి దేవాలయం కమిటీ సబ్యులు విస్తృత ఏర్పాటు చేస్తున్నారు. సీతా రాముల కళ్యాణం నేపథ్యంలో దేవాలయాన్ని విద్యుత్ దీపాల అలం కరణతో దేదీప్యమానంగా అలంకరించారు. సీతారాముల కల్యాణో త్సవానికి భక్తులు పెద్దఎత్తున తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.

సాయిబాబా దేవాలయంలో...

దిల్‌సుక్‌నగర్ సాయిబాబా దేవాలయంలో శ్రీరామనవమి సంద ర్భంగా ఆదివారం ఉదయం 10 గంటలకు దేవాలయం ఆవరణ లో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తు న్నట్లు దేవాలయం కమిటీ తెలిపింది. భక్తులు కల్యాణోత్సవానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

టూరిస్ట్‌లకు ఎల్ బి నగర్‌లో చోటు లేదు : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

-ఎల్‌బి నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల చీకటి పొత్తుతోనే ప్రోటోకాల్ రగడ : ఎమ్మెల్యే

ఎల్.బి.నగర్ ప్రతినిధి ఏప్రిల్ 4, ప్రభాతవార్త : ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల చీకటి పొత్తుతోనే ప్రోటోకాల్ రగడ సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఆరోపించారు.. మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత మధు యాష్కి గౌడ్ అవగాహన లేమితో బిజెపి కార్పొరేటర్ లను, కాంగ్రెస్ నాయకులను తప్పుదోవ పట్టించి రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డా రు.. గత సంవత్సర కాలంగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రారంభించకుండా అటు అధికారుల ను, జిల్లా ఇన్చార్జి మంత్రిని తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా మధు యాష్కి గౌడ్ ప్రయత్నించడం సిగ్గుచేటని ఎమ్మెల్యే ఎద్దేవ చేశారు. టూరిస్ట్ రాజకీయాలు చేస్తూ ఆరు నెలలు అమెరి కాలో, ఆరు నెలలు భారత్ లో ఉంటూ కాంగ్రెస్ పార్టీలో తన ఉనికిని కాపాడుకునేందుకే రాజకీయాలు చేయడం మధు యాష్కి కి పరిపాటిగా మారిందని విమర్శించారు.. శుక్రవారం ఎల్బీనగర్ లో జరిగిన విలేకరుల సమావేశం లో కాంగ్రెస్ నేత మధు యాష్కి గౌడ్ తీరును ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎండగట్టారు.. ఎన్నడూ లేని విధంగా ఎల్బీన గర్ నియోజకవర్గంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల అక్రమ కలయికతో బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తున్నారని మండి పడ్డారు. నియోజకవర్గంలో కనీస అవగాహన లేకుండా స్థానికంగా ఉన్న ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిజెపి కార్పొరేటర్లు, కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. సంవత్సరం క్రితం ఎన్నికల్లో మూ డవ స్థానం తో ప్రజలు బుద్ధి చెప్పిన కాంగ్రెస్ నేత మధు యాష్కి గౌడ్ చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని మండిప డ్డారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో నియోజకవ ర్గానికి ఎవరెన్ని నిధులు తీసుకొచ్చారో అధికారిక లెక్కల తో సహా ముందు పెడదామంటూ సవాల్ విసిరారు.. రాజ కీయాల్లో విలువలు అతి ముఖ్యమని, నాయకులు ఉపయో గించే భాష దిగజారేలా ఉండకూడదని హితవు పలికా రు. గురువారం జరిగిన మధు యాష్కి గౌడ్ పత్రికా సమావేశంలో వ్యక్తిగతంగా తనపై దూషణలకు దిగడం ఎంతవరకు సమంజసం అంటూ ఆయన ప్రశ్నించారు.. రాజకీయాల్లో హుందాతనం చాలా అవసరమని, రెండు సార్లు ఎంపీగా చేసిన వ్యక్తి ఈ విధంగా ప్రవర్తించడం తగునా అంటూ ఆయన ప్రశ్నించారు... హస్తినాపురం కా ర్పొరేటర్ సుజాత నాయక్ వ్యవహారం కోర్టు పరిధిలో ఉంది కాబట్టి తానేమి మాట్లాడనని ఎమ్మెల్యే చెప్పారు.. కోర్టు తీర్పు అనంతరం ఆ అంశంపై మాట్లాడుతానని అన్నారు. ఏది ఏమైనా ఎల్బీనగర్ నియోజకవర్గంలో జరి గిన అభివృద్ధి టిఆర్ఎస్ హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు.. ప్రోటోకాల్ రగడ సృష్టించి ప్రజల్లో గందరగోళం చేయడం పరిపాటిగా మారిందని, ఎక్కడ కూడా తన నుం డి ఫోటో కాల్ ఉల్లంఘన జరగలేదని ఎమ్మెల్యే అన్నారు.. జిల్లా ఇన్చార్జి మంత్రి చే శంకుస్థాపనలు చేయించడం సంతోషకరమని, చిన్న చిన్న పనులకు కూడా మంత్రిని పిలవడం ఏంటని ప్రశ్నించారు.. ఇకనైనా కాంగ్రెస్, బిజె పి నాయకులు చిల్లర రాజకీయాలకు స్వస్తిపలికి అభివృద్ధికి సహకరించాలని సుధీర్ రెడ్డి హితవు పలికారు ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ విఠల్ రెడ్డి,తీరుమల రెడ్డి, కొప్పుల విఠల్ రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి,పద్మ నాయక్, సాగర్,తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానిస్తే సహించేది లేదు : కాంగ్రెస్

రాజ్యాంగాన్ని కాపాడుకుందామని ప్రమాణం చేస్తున్న కాంగ్రెస్ కోఆర్డినేటర్ శోభారాణి, ఇంచార్జీ ఎం.వరమేశ్వర్‌రెడ్డి, రజితరెడ్డి,శ్రీదేవి తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మా ణ డా.అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానించే బిజెపి, దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్‌లోని శ్రీరస్తు కన్వెన్షన్‌లో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఇంచార్జీ మీనాక్షినటరాజన్ ఆదేశాల మేరకు నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి నియోజకవర్గం కోఆర్డినేటర్ శోభారాణి, మ ల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి విచ్చేసి ప్రసంగించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానించే బిజెపి,దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్ ను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పార్లమెంట్‌లో హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి దాడులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి, చర్లప ల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, సీనియర్ నేతలు తౌఫిక్, అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేందర్, సింగిరెడ్డి ధన్‌పా ల్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, మురళీగౌడ్, లింగంపల్లి రామకృష్ణ, ఆర్.మోహన్, బి.సుధాకర్‌రెడ్డి, బజారు జగన్ గౌడ్, ఆకిటి అగంరెడ్డి, కొంపల్లి బాలరాజు, ప్రకాష్‌రెడ్డి, గణే ష్ నాయక్, కంది శ్రవణ్‌రెడ్డి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ పటేల్, అమరేశ్వరి, రఫీక్, ప్రసాద్, వెంకట్‌రెడ్డి,అంజయ్య, సాయికిరణ్, శ్రీకాంత్, రాజేష్, విజయ్‌కుమార్, పలువురు విభాగాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణిలో కేంద్ర వాటా ఉంది : పసునూరి బిక్షపతిచారి

బియ్యంలో కేంద్ర వాటాపై పోస్టర్ల ద్వారా రేషన్‌షాపుల వద్ద ప్రచారం చేస్తున్న పసునూరి బిక్షపతిచారి, ధ్యాసాని తిరుపతిరెడ్డి తదితరులు

సరూర్‌నగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని పేదలకు పంపిణీ అవుతున్న సన్నబియ్యంలో కేంద్ర ప్రభు త్వ వాటా ఉన్నదని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి-1 అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి వెల్లడించారు. శుక్రవారం ఆయన కార్పొరేషన్ పరిధిలోని ఏడు రేషన్‌షాపు లను పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులైన పేదలకు సన్నబి య్యం పంపిణీ చేశారు. అనంతరం చారి మాట్లాడుతూ రా ష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ పథకం సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్న చందంగా మారిందని ఎద్దేవా చేశారు. పేదల కు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ అవుతుంటే అందులో ప్రధాని నరేంద్ర మోడి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ వాటా ఐదు కిలోలు ఉంటే రాష్ట్ర ప్రభు త్వానికి కేవలం ఒక కిలో మాత్రమే ఉందని ఆయన వివరిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కీసర హరి నాథ్‌రెడ్డి, నాయకులు ధ్యాసాని తిరుపతిరెడ్డి, దినేష్, సాదు వేణుగోపాల్‌రెడ్డి, కోట్ల గోపాల్, ఆకుల రాజు, అంజిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, పాండురంగారెడ్డి, శ్రీనివాస్ గుప్త, సంపట్ల అనిల్, శ్రీనివాస్, జైపాల్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

ఎలివేటెడ్ కారిడార్ పూర్తి చేయాలని అఖిలపక్ష నేతల ర్యాలీ

ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి చేయాలని వినతి పత్రం అందజేస్తున్న అఖిలపక్ష కమిటి నేతలు

ఉప్పల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు వెంటనే పూర్తి చేయాలని కోరుతూ ఉప్పల్ అఖిలపక్ష కమిటి ఆధ్వర్యంలో పలువురు పార్టీల నేతలు, ఉప్పల్ వర్తక సంఘం నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ ప్రధాన రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించి అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అఖిలపక్ష కమిటి నతేలు మేకల మధుసూధన్‌రెడ్డి, మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, మేకల హనుమంతరెడ్డి, కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్, బజారు జగన్‌గౌడ్, గోనె అర్జున్‌రెడ్డి, సల్ల రాజిరెడ్డి, సల్ల వీరారెడ్డి, అరటికాయల భాస్కర్, నెర్థం భాస్కర్‌గౌడ్, జెల్లి మోహన్, మహంకాళి లక్ష్మణ్, బి.దాస్ గౌడ్, జి.శ్రీనివాసశర్మ, మహంకాళి నరసింహా, బిక్కుమళ్ల రమేష్‌గుప్త, సుదాకర్‌గుప్త, వెంకటయ్య తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల్ ఎలివే టెడ్ కారిడార్ పనులు చేపట్టి 9 సంవత్సరాలు గడిచిందని, ఇంత వరకు పనులు పూర్తి చేయడం లేదన్నారు. కొద్ది రోజల క్రితం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యటించి రెండు నెలల్లోగా రోడ్డు మరమ్మతులు చేపడుతామని హామీ ఇచ్చారని, ఇంత వరకు పూర్తి చేయలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని వెంటనే పనులు పూర్తి చేయా లని కోరారు. ఇప్పటి వరకు సుమారు 25 మంది రోడ్డు ప్రమాదాల బారిన పడ్డారని వారు పేర్కొన్నారు. దీనిపై అఖి లపక్షం ఆధ్వర్యంలో పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చ రించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటి నేతలు మేకల భాస్కర్‌రెడ్డి, మేకల సంతోష్‌రెడ్డి, మేకల ద యాసాగర్‌రెడ్డి, గిరి రామకృష్ణ, శ్రీనాథరెడ్డి, అంజిరెడ్డి, లింగారెడ్డి, సుధాకర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, కల్లూరి వేణు, రామ య్య, పూదూరి జితేందర్‌రెడ్డి, అన్న బాలకృష్ణ, చింతల నర సింహారెడ్డి, మేకల సంతోష్‌రెడ్డి, బింగి భరత్‌గౌడ్, వంశీకృ ష్ణ, పంగ మహేందర్‌రెడ్డి. బి.సాయిగౌడ్, పంగ రాజేశ్వర్ రెడ్డి, తిక్క ప్రకాష్, రాజవర్ధన్‌గుప్త, సుక్క కిరణ్,నవీన్‌గౌడ్, జహంగీర్‌గౌడ్, ఉపేందర్, నరేంద్రచౌదరి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లాలో ఉద్యోగుల జెఎసిని బలోపేతం చేయాలి : జెఎసి చైర్మన్ లక్ష్మణ్

మలక్ పేట ,ఏప్రిల్ 4 ,ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లాలో ఉద్యోగుల జేఏసిని బలోపేతం చేయాలని రంగారెడ్డిలి జిల్లా జేఏసీ చైర్మన్ లక్ష్మణ్ పేర్కొన్నారు. మాసబ్ ట్యాంక్ లోని తెలంగాణ నాన్ గెజిటెడ్ సంఘ భవనంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ స్టీరింగ్ కమిటీ ఉద్యమ కార్యాచరణకు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ లక్ష్మణ్ అధ్యక్షత కన్వీ నర్ డాక్టర్ కె. రామారావు నేత్రుత్వం లో జరిగిన సమా వేశంలో పలు తీర్మానాలు చేయడం జరిగింది. జిల్లా లోని అన్ని నియోజకవర్గాల ప్రజా ప్రతినిధుల కు వినతి పత్రాలు ఇవ్వాలని, రంగారెడ్డి జిల్లాలో ఉద్యోగులందరితో కలిసి జిల్లా స్థాయి సదస్సు ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలు చర్చించి ఉద్యమ కార్యాచరణకు సన్నాహా పరచాలని , రాష్ట్ర స్థాయిలో మే నెల 4 తారీఖున జరగ బోయే సదస్సు కు రంగారెడ్డి జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొనాలని, జిల్లా ప్రధాన కేంద్రములో మే నెల 15వ తారీఖున నిరసన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర స్థాయిలో జూన్ 9వ తారీఖున జరగ బోయే మహా ధర్నాకు కు రంగారెడ్డి జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొనాలని, రాష్ట్ర జేఏసీ పిలుపునిచ్చిన పోరాట కార్యక్ర మాలలో రంగారెడ్డి జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉద్యోగు లు పాల్గొనాలని స్టీరింగ్ కమిటీ తీర్మానించింది. ఈ సంద ర్భంగా రంగారెడ్డి జిల్లా జేఏసీ చైర్మన్ కె. లక్ష్మణ్ మాట్లా డుతూ రంగారెడ్డి జిల్లాలో ఉద్యోగుల జేఏసీ ని బలోపేతం చేయాలని, ఉద్యోగులకు ఉద్యమ పోరాట కార్యమాలను వివరించి అన్ని దివిజినల్ లో ఉద్యోగులను కలిసి బవిష్యత్తు లో జరిగే కార్యక్రమాలకు మద్దతుగా ఉండాలని తెలిపారు. అదేవిదంగా ప్రతి 15 రోజులకు ఒకసారి రంగారెడ్డి జిల్లా విత్రత స్థాయి ఎగ్జిక్యూటివ్ సమావేశం ఏర్పాటు చేసుకోవా లని కోరారు. రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ డాక్టర్ కె. రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యోగు ల రితిది ఇచ్చే అన్ని పోరాట కార్యక్రమాలకు రంగారెడ్డి జిల్లాలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనేట్లు సన్నాహక సదస్సులు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో టి ఎన్ జి ఓ కార్యదర్శులు శ్రీనేష్ కుమార్ నోరి, విజయకుమార్, పాండురంగా రెడ్డి, వెంకటప్ప, ఇస్మాయి ల్, నూతనపటి వెంకట్, శాంతి శ్రీ, శ్రీనివాస్, రాజేష్, చంద్రశేఖర్ రెడ్డి, నరసింహ, ఆనంద్, రాజేష్ పైలట్ తదితరులు పాల్గొన్నారు.

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేస్తున్న కెఎల్ఆర్, దేవ భాస్కర్‌రెడ్డి, షేక్ జహంగీరుద్దీన్ తదితరులు

సరూర్‌నగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని జల్‌పల్లి మున్సిపాలిటీలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. స్థానిక జల్‌పల్లిలోని మరాఠా భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇం ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హాజరై జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమ ఉద్దేశ్యం గురించి వివరించారు. అదే విధంగా ఆయన పార్టీ క్యాడర్‌కు దిశా నిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నేత, టిపిసిసి మెంబర్ దేప భాస్క ర్‌రెడ్డి, స్థానిక జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నేతలు షేక్ జహంగీరుద్దీన్, అహ్మద్ బామ్, బుడమాల యాద గిరి, యూసుఫ్ ఖాద్రి, మన్న రవి, నందిగామ నర్సిం హ, రాజు నాయక్, ఫజల్ ఖాద్రి, శ్రీనివాస్, మహేశ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్దాల కృతిక స్ఫూర్తిదాయకం

సిద్దాల కృతికతో పాటు ఆమె తల్లిదండ్రులు లావణ్య, బీరప్పలను సన్మానిస్తున్న దండు గణేష్, ఎర్ర జైహింద్‌లు

సరూర్‌నగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: గ్రూప్-1 పరీక్షలో టాప్-5 ర్యాంకు సాధించిన సిద్దాల కృతిక పోటీ పరీక్ష ల్లో రాణించాలనే వారికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని బడంగ్‌పేట్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ దండు గణేష్, కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఎర్ర మహేశ్వరి జైహింద్‌కుమార్‌లు అన్నారు. జిల్లెలగూడలోని సిద్దాల నివాసానికి తరలివచ్చిన వారు కృతికను సనా మ్మనించి స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కూతురి విజయానికి ప్రోత్సాహం అందించిన మాజీ ఎంపిపి సిద్దాల లావణ్య బీరప్ప దంపతులను వారు ప్రశంసించారు. టాప్-5 ర్యాంకు సాధించిన కృతిక స్వగ్రామం జిల్లెలగూడతో పాటు బాలాపూర్ మండలం పేరు నిలిపారని అన్నారు. కృతికకు ఉత్తమ పోస్టింగ్ రావాలని వారు ఆకాంక్షించారు.

ఘనంగా స్పార్క్ హాస్పిటల్ వార్షికోత్సవం

మేడిపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త; పీర్జాదిగూడ స్పార్క్ హాస్పిటల్ లో 14వ వార్షికోత్సవం కేక్ కట్ చేసి ఘనం గా జరిగింది గత 13 సంవత్సరాలుగా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ ప్రజల మన్నలు పొందుతు న్నారు ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ వై మహేష్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ బి , మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి డైరెక్టర్లు డాక్టర్ ఎం రామ్ రెడ్డి , డాక్టర్ జె రవి డాక్టర్ చంద్రశేఖర్ డాక్టర్ ఉమామహేశ్వరి హాస్పిటల్ యాజ మాన్యం మరియు ఉద్యోగులు పాల్గొన్నారు

అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ నేతకు పరామర్శ

ఉప్పల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : అనారోగ్యంతో బాధప డుతున్న చిలుకానగర్ డివిజన్ బిఆర్ఎస్ నేత పుష్పరాజ్ తండ్రి బాలరాజును శుక్రవారం ఉప్పల్ ఎమ